క్లుప్తంగా

విద్యుత్ లైన్ తొలగించాలని నిరసన



మిద్దెలపైన ఉన్న విద్యుత్ లైన్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఎర్రగుంట్ల : మా మిద్దెలపైన 33 కేవీ విద్యుత్ లైన్ ఉందని దాన్ని తొలగించాలని ఎన్ని సార్లు విద్యుత్‌శాఖ అధికారులకు తెలిపినా ప్రయోజనం లేకపోవడంతో క్రాంతినగర్ కాలనీ వాసుల విద్యార్థులు మంగళవారం మిద్దెలపైన ఉన్న విద్యుత్ లైన్ చూపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి తెలిపామని ఆయన వెంటనే లైన్ తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించినా ఇంత వరకూ ఆ శాఖ అధికారులు స్పందించలేదన్నారు. గతంలో ఈ లైన్ తగిలి ఓ వ్యక్తి కూడా మృతి చెందాడని, మరో వ్యక్తికి గాయలు అయినట్లు వారు గుర్తు చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి లైన్ తొలగించకపోతే కుటుంబాలు రోడ్లుపైకి వచ్చిన నిరసన వ్యక్తం చేయాల్సి ఉంటుందన్నారు.

బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించాలి

జమ్మలమడుగు రూరల్ : బూత్‌లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల సర్వే నిర్వహించాలని ఆర్డీఓ జి. శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆర్డీఓ ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఓటర్ల లిస్ట్‌పై ఆయన సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. బూత్ లెవల్ అధికారులు తప్పనిసరిగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు తెలుసుకోవాలన్నారు. బూత్ లెవల్ అధికారులతో పాటు అయా వార్డ్‌ల్లో పార్టీల తరపున ఒకరు వెళ్లి పరిశీలించ వచ్చునన్నారు. సర్వేలో వలంటీర్లు ఉంటే బూత్ లెవల్ అధికారులను వెంటనే సస్పెండ్ చేస్తామన్నారు. ప్రతి మంగళవారం కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తామని ఏమైన అనుమానలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

కమలాపురం : ఆగస్టు 2వ వారంలో హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి శివయ్య, ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కమలాపురంలో ఎంఎస్‌పీ నియోజక వర్గ ఇన్‌చార్జి నరసింహులు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆగస్టు 2వ వారంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి ఎంఎస్పీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ కో కన్వీనర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ సమృద్ధి కేంద్రాలను వినియోగించుకోవాలి

వేంపల్లె : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ సమృద్ధి కేంద్రాలను వినియోగించుకోవాలని భారతీయ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం స్థానిక బీజేపీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పీఎం నరేంద్ర మోదీ ప్రారంభించిన కిసాన్ సమృద్ధి కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పనిముట్లు సరసమైన ధరలకు అందిస్తారన్నారు. ఏపీలో చిన్న, మధ్య తరహాలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు గుంటూరు, కొప్పర్తిలలో ఎంఎస్ఎంఈ సెంటర్లను నిర్మించేందుకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరిప్రసాద్, ఎన్.సునీల్‌కుమార్, రమేష్, కిరణ్‌కుమార్‌రెడ్డి, సుష్మా, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చింతకొమ్మదిన్నె : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా జోనల్ అధికారిణి డాక్టర్ సరస్వతి తెలిపారు. స్థానిక పీహెచ్‌సీ కేంద్రాన్ని ఆమె మంగళవారం తనిఖీ చేసి లేబోరేటరి రికార్డులను పరిశీలించారు. కాన్పుల గదులతో పాటు రోగుల వార్డును సందర్శించారు. పీహెచ్‌సీ పనితీరు బాగుందన్నారు. అనంతరం డెంగీ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా ర్యాలీలో పాల్గొన్నారు. ప్రతివారంలో ఫ్రైడేను డ్రైడేగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు రాఘవేంద్ర, సీహెచ్‌వో సుకుమార్, ఎంపీహెచ్ఎస్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

కమలాపురం : జగనన్న సురక్షతో పూర్తికాని ప్రజల సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కోగటం గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ సర్పంచ్ కరుణ్‌రెడ్డి అభ్యర్థన మేరకు కోగటం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. రూ.5, 6 కోట్ల వ్యయంతో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. ఇప్పటికే సీసీ రోడ్లకు రూ.20లక్షలు మంజూరు చేశామన్నారు. కోర్టు కారణంగా సచివాలయ, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ తదితర నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయన్నారు. మంచి నీటి సమస్య రాకుండా రూ.53 లక్షలు, జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.66లక్షలు వెచ్చించామన్నారు. ఈ గ్రామానికి ఈ నాలుగేళ్లలో రూ.18 కోట్లు లబ్ధిదారుల ఖాతాకు వేశారన్నారు. 2024లో కూడా జగనన్నను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాబు చరిత్ర హీనుడని, తన 15ఏళ్ల పాలనలో ఒక్క మంచి పథకం అందించలేదని ధ్వజమెత్తారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి, కడప ఆర్‌డీఏ ధర్మ చంద్రారెడ్డి, ఏపీపీఎస్‌సీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ చెన్నకేశవరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రాజుపాళెం సుబ్బారెడ్డి, కుప్పూరు మోహన్‌రెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, సుధా కొండారెడ్డి, గండి భాస్కర్, దేవానందం, నాగేంద్రారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, హీరామియ్య తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండలంలోని వెల్లటూరు, తుమ్మలూరు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అర్హత ఉండి పథకం రాకుండా ఉంటే జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకు వచ్చిన అధికారులను అడగవచ్చన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఎలాంటి రుసుము లేకుండా వలంటీర్లు ఇంటి వద్దకు తీసుకుని వస్తారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్‌లు మస్తాన్‌బీ, శ్రీనువాసులు, మల్లేశ్, ఎంపీటీసీ ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, క్రిష్టారెడ్డి, హుస్సేన్, గురివిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కమలాపురం : కోగటంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



వీఎన్‌పల్లె : లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న రఘునాథరెడ్డి

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొప్పర్తి గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులరెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశార. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ సుబ్బరాయుడు, ఎంపీటీసీ వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మల్లిఖార్జునయాదవ్, సురేంద్రారెడ్డి, కోకటం లక్ష్మీనారాయణరెడ్డి, నారే నాగరాజు, నాయకులు నీలకంఠారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బీసీసెల్ నాయకుడు వేణుగోపాల్, ఎస్సీ సెల్ నాయకులు శ్రీనివాసులు, చిన్న సుబ్బరాయుడు, పెద్ద సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని యు.రాజుపాలెం సచివాలయంలో మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన జగనన్న సురక్ష ముగింపు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి పాల్గొని మాట్లాడారు. సచివాలయ పరిధిలోని తాటిమాకుల పల్లె, రాజుపాలెం, కదిరేపల్లె, తంగేడుపల్లె గ్రామాల ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ. 12 కోట్లు అందించామన్నారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ సభ్యుడు, జగనన్న సురక్ష పరిశీలకుడు హిదాయతుల్లా, సర్పంచు పుల్లయ్య, ఉపసర్పంచు నాగిరెడ్డి, స్థానిక నాయకులు వెంకటరామిరెడ్డి, మస్తాన్‌రెడ్డి, రమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రసాదురెడ్డి, దస్తగిరి, కుల్లాయప్ప, మండలస్థాయి అధికారులు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని సంతకొవ్వూరు గ్రామ సచివాలయంలో జెడ్పీటీసీ బండి లక్ష్మీనారాయణమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు రామమునిరెడ్డి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు, మాజీ సర్పంచ్ బాలగంగిరెడ్డి, ఎంపీటీసీ ఓబులేసు, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగిరెడ్డి, గంగరాజు, చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : చక్రాయపేట సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహసీల్దారు రాజసింహనరేంద్ర పాల్గొని మాట్లాడారు. అనంతరం 378 సర్టిఫికెట్లను ప్రజలకు అందజేసినట్లు ఎంపీడీవో శివారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీబాలకృష్ణ, సర్పంచ్ హర్షద్, ఉపసర్పంచ్ గంగిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు గౌస్‌లాదం, మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, సచివాలయ కన్వీనర్ రామాంజులరెడ్డి, ఈవో పీఆర్‌డీ గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.



కరోనా సమయంలోనూ సేవలు..

జమ్మలమడుగు పట్టణంలోని నమాజ్‌కట్ట ప్రాంతంలో వలంటీర్‌గా పనిచేస్తున్న జాఫర్‌బాషా కరోనా సమయంలో కరోనా బాధితులకు ఆహార పొట్లాలను అందజేసి వారికి ఎంతగానో ఉపయోగపడ్డాడు. కరోనా సోకిన అబ్దుల్ రజాక్ అనే అతనికి ఇంటివద్దకే మందులను అందించడంలోనూ, అతనికి ఆహార పొట్లాలను అందించడంలోను సహాయపడ్డాడు. అలాగే పాజిటీవ్ కేసులు ఉన్న వారిని గుర్తించి వారికి ఉపయోగపడ్డాడు. – జమ్మలమడుగు.



స్నేహితుడితో కలసి కరోనా సోకిన వ్యక్తికి అన్నం పొట్లం అందిస్తున్న జాఫర్

వలంటీర్ లేకపోతే ఇబ్బందులు పడేవాడిని...



నాపేరు అబ్దుల్‌రాజాక్ నేను నమాజ్‌కట్టవీధిలో నివసిస్తున్నాను. కరోనా సమయంలో నాకు కరోనా సోకింది. ఆ సమయంలో మా వలంటీరు జాఫర్ బాషా లేకపోతే నేను చాలా ఇబ్బంది పడేవాడిని. తిండి దొరకడమే కష్టంగా ఉండేది. వలంటీర్ జాఫర్ తనకు ఆహార పొట్లాలను తెచ్చి ఇచ్చేవాడు. కరోనాతో ఇబ్బంది పడుతుంటే ఎవ్వరు రాలేదు. వలంటీర్ లేకపోతే ఇబ్బంది పడేవాడిని. – అబ్దుల్ రజాక్, నమాజ్‌కట్టవీధి.

సేవలో ఆనందం ఉందంటాడు..

పులివెందులలో వలంటీర్‌గా పనిచేస్తున్న రాజావల్లి వలంటీర్ సేవలోనే ఆనందం ఉంటుందంటున్నాడు. ఉదయం లేవగానే తన పరిధిలో ఉన్న కుటుంబాలన్ని గుర్తుకు చేసుకుంటూ వారికి ఎలాంటి పథకాలు అందించాలి, వారికి ఎటువంటి లోటు లేకుండా చూసుకోవాలని తపిస్తూ ఉంటాడు. ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ ముందుంటాడు. – పులివెందుల టౌన్.



అన్నీ తానై ఆదుకున్నాడు



నా పేరు షేక్ కరీముల్లా. నేను పులివెందులలో నివసిస్తున్నాను. నాకు కాళ్లు, చేతులు సరిగా పనిచేయక మంచాన పడ్డాను. మా వలంటీర్ రాజావల్లి ప్రతి నెలా ఒకటవ తేదీ పింఛన్ అందించడంతోపాటు ఏ అవసరం వచ్చినా చేసి పెడుతుంటాడు. వలంటీర్ వచ్చినప్పటి నుంచి నాకు ఏ ఇబ్బంది లేదు. – కరీముల్లా, పులివెందుల

యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ రమణ

కమలాపురం : విద్యుత్ సమస్యలపై అందిన ఫిర్యాదుల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ రమణ తెలిపారు. ఈనెల 18వ తేదీన కమలాపురంలో నిర్వహించిన రైతుల విద్యుత్ సమస్యల పరిష్కార సదస్సులో 35 అర్జీలు వచ్చాయి. 7 సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అయ్యాయి. మిగిలిన 28 సమస్యలకు సంబంధించి జరుగుతున్న పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం స్థానిక ఏఈ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిపై రివ్యూ నిర్వహించారు. వర్షాల కారణంగా పనుల్లో కొంత ఆలస్యం అవుతోందని అధికారులు ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఈనెల 18వ తేదీన వచ్చిన ఫిర్యాదుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తి అయ్యే వరకు తాను పర్యటిస్తూనే ఉంటానని సిబ్బందిని హెచ్చరించారు. అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి వైఫల్యాలను తగ్గించాలన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు డివిజన్ ఈఈ శ్రీనివాసులరెడ్డి, ఎర్రగుంట్ల ఏడీ నరసింహారెడ్డి, ఏఈ చాంద్‌బాషా, డీఈఈ రామ్మోహన్, ఏఈలు వేణు, కృష్ణ, నీరజ, బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

జమ్మలమడుగు : ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను వైద్యులు బలోపేతం చేయాలని ఆర్డీఓ జి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వైద్యులు, సూపర్‌వైజర్‌లతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అన్ని రకాలైన వైద్యసేవలను అందించాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఉన్న గర్భిణుల వివరాలను సేకరించి వారికి ప్రతి నెల వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. ప్రస్తుతం వర్షకాలం వస్తుండటంతో వైద్య సిబ్బంది గ్రామాలలో వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలన్నారు. కార్యక్రమంలో వైద్యధికారి శివప్రసాద్‌రెడ్డి, హెల్త్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రి తనిఖీ

ప్రొద్దుటూరు క్రైం : జిల్లా ఆస్పత్రిలోని పీపీయూనిట్‌ను జిల్లా గణాంక అధికారి రమేష్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పు అయ్యేవారికి డిశ్చార్జి అయ్యేలోపు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు.

జగనన్న మహిళా మార్ట్ అభివృద్ధికి కృషి చేయండి

– మెప్మా పీడీ సురేష్‌రెడ్డి



మాట్లాడుతున్న మెప్మా పీడీ సురేష్‌రెడ్డి

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో జగనన్న మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేశారని మెప్మా పీడీ సురేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక మెప్మా కార్యాలయంలో పొదుపు సంఘాల ఆర్పీలకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగనన్న మహిళా మార్ట్‌లో బయట మార్కెట్ కంటే తక్కువ ధరలకు నిత్యావసర సరుకులు అందజేస్తారన్నారు. అందువల్ల ప్రతి మహిళ జగనన్న మహిళా మార్ట్‌లో నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రతి పేద వాడికి సొంతింటి కల నిర్మించాలనే లక్ష్యంతో జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మిస్తున్నారన్నారు. పొదుపు సంఘాలలో ఉండి రుణాలు తీసుకోని వారికి రుణాలు ఇప్పించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పొదుపు సంఘాల గ్రూపులో లేకుంటే గ్రూపులలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో మెప్మా డీపీఎం నాగరాజు, సీఓలు నాయుడు, నాగన్న, హరిత తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

పులివెందుల టౌన్ : విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సెయింటాన్స్ పాఠశాల హెడ్మాస్టర్ సిస్టర్ సుజాత, ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ప్రకాష్‌లు విద్యార్థులకు సూచించారు. మంగళవారం స్థానిక సెయింటాన్స్ స్కూలులో గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ప్రకాష్ హాజరై మాట్లాడుతూ జీవిత గమనంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మనల్ని ఈ స్థాయికి చేర్చి మనకు మన పిల్లలకు మార్గదర్శిగా నిలిచిన వారు మనకు దైవ సమానులు అన్నారు. అనంతరం విద్యార్థులు తమ అవ్వాతాతలకు కానుకలు అందించి ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ ప్రశాంతి, టీచర్ అనూష, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రజలు ఫీడ్ బ్యాక్ ఇవ్వండి

పులివెందుల టౌన్ : స్వచ్ఛ భారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది స్వచ్ఛ ర్యాంక్‌లను ప్రకటించనున్న నేపథ్యంలో పట్టణ స్వచ్ఛతపై ప్రజల అభిప్రాయం వెల్లడించేందుకు అవకాశం ఏర్పడిందని.. ప్రజలందరూ స్వచ్ఛ సర్వేక్షన్‌పై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని ఆయన తన చాంబర్‌లో కార్యాలయ సిబ్బందికి సమావేశం నిర్వహించి మాట్లాడారు. పులివెందుల పుర ప్రజలందరూ స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సిటిజన్ ఫీడ్ బ్యాంక్ సర్వేలో పాల్గొని పులివెందుల పట్టణానికి ఉత్తమ ర్యాంక్ పొందేందుకు దోహదపడాలన్నారు. సర్వేలో పాల్గొనేందుకు ఆగస్టు 15వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉంటుందని.. వెబ్‌సైట్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సర్వేలో పాల్గొనాలన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

అర్హులైన అందరికీ నేతన్న నేస్తం ఇవ్వాలి

జమ్మలమడుగు : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ నేతన్న నేస్తం పథకం అమలు చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, ఇతర కారణలు చూపుతూ పథకంలో కోత పెట్టడం సరైంది కాదన్నారు. నియోజకవర్గంలోని దొమ్మరనంద్యాల, వేపరాల, మోరగుడి, జమ్మలమడుగు ప్రాంతాలలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. కేవలం చేనేతపైనే ఆధార పడి జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు చాలా మందికి చేనేత కార్మికులకు నేతన్న నేస్తం రాలేదన్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి ఆయన పర్యటించారు. లయోలా డిగ్రీ కళాశాల రోడ్డులో బ్రిడ్జికి ఇరువైపులా ప్రొటెక్షన్ వాల్ ఏర్పాటు చేసేలా చర్చించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పురపాలక వాహనాలకు అందించాలని సూచించారు. పట్టణంలోని పలు అభివృద్ధి పనుల గురించి ఆయన ఆరా తీశారు. శానిటేషన్ విషయంలోనూ ఎక్కడా రాజీ పడకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని మ్యాన్‌హోళ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని జగనన్న లే అవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




శానిటేషన్‌పై అధికారులతో చర్చిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

కొలువుదీరిన పీర్లు..

కమలాపురం : మండల పరిధిలోని పెద్దచెప్పలిలో వెలసిన వెంకయ్య రామయ్య మఠంలో మొహర్రం పండుగను పురస్కరించుకుని మంగళవారం హసేన్, హుసేన్ పీర్లను భక్తి శ్రద్ధలతో ప్రతిష్ఠించారు. కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పీర్లను ప్రతిష్ఠించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 27న ఉదయం బండలాగుడు పోటీలు, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పెద్దచెప్పలి, ఎల్లారెడ్డిపల్లె గ్రామాలలో పీర్ల ఊరేగింపు వైభవంగా నిర్వహిస్తామన్నారు. అలాగే 28న అగ్ని గుండం నిర్వహిస్తామని ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

సింహాద్రిపురం : మండల పరిధిలోని బలపనూరు, లోమడ, గురిజాల తదితర గ్రామాల్లో మొహర్రం పండుగను పురస్కరించుకుని చావిడిలలో పీర్లు కొలువు దీరాయి. 9 రోజులపాటు భక్తిశ్రద్ధల నడుమ కులమతాలకతీతంగా పూజలు నిర్వహిస్తారు. వచ్చే శుక్రవారం రాత్రి అగ్ని గుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహించనున్నారు. శనివారం సాయంత్రం కొలువు తీరిన పీర్లు బావికి చేరుతాయి.



పెద్దచెప్పలిలో కొలువుదీరిన పీర్లు

ఎన్‌సీసీ కేడెట్లకు అభినందన

వైవీయూ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి)కు చెందిన ఎన్‌సీసీ కేడెట్లు ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంపులో చక్కటి ప్రతిభ కనబరచడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అభినందించారు. ఈనెల 14 నుంచి 23వ తేదీ వరకు సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంపులో కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్లు అశోక్, అభిరామ్ పాల్గొని సాయుధ శిక్షణ, గ్రూప్ డిస్కషన్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వీరిని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాల్లో నిర్వహించే ఎన్‌సీసీ క్యాంపుల్లో పాల్గొనడం ద్వారా ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలపై అవగాహన పెరుగుతాయన్నారు. ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ ఆర్. నీలయ్య పాల్గొన్నారు.

